

ఆకట్టుకుంటున్న ప్రదర్శనలు 2



2 సమస్యలు పరిష్కరించాలి



అంతర్ జిల్లా దొంగ అరెస్ట్ 2


www.aksharatoday.com

# అక్షర టుడే

TOWARDS... TRUTH. TRUST. TREND








22-4-2025 (TUESDAY) NIZAMABAD/KAMAREDDY EDITION PAGES-3




ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న కాకతీయ డైరెక్టర్లు రామోజీ, తేజస్విని

## ఇంటర్ ఫలితాల్లో

# బాలికలదే పైచేయి..

ఉమ్మడి జిల్లాలో ప్రవేటు కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులు



చందన 981 ఎంపీసీ



లేఖ్య శ్రీ 970 ఎంపీసీ



సరిత 966 బైపీసీ



సంజన ఎంపీసీ 856



మంజుల 424 ఎంపీసీ

**ఇంటర్ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈసారి కూడా మొదటి, ద్వితీయ సంవత్సరంలో బాలికలే పైచేయి సాధించారు.**

**- అక్షరటుడే, ఇందూరు, కామారెడ్డి**

నిజామాబాద్ జిల్లాలో సెకండి యర్ పరీక్షల్లో మొత్తం 13,945 మంది హాజరు కాగా 8,117 మంది ఉత్తీర్ణుల య్యారు. ఇందులో బాలికలు 5,309 మంది, బాలురు 2,808 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఒకేషనల్లో మొత్తం 2,042 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 1,231 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికలు 666, బాలురు 565 మంది ఉత్తీర్ణులయ్యారు.

### ఫస్టియర్‌లో..

ఫస్టియర్‌లో మొత్తం 15,056 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 8,035మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలికలు 5,191 మంది, బాలురు 2,844 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే వొకేషనల్ 2,790 మంది పరీక్ష రాయగా 1,223 మంది ఉత్తీర్ణులయ్యారు.

### కామారెడ్డి జిల్లాలో..

ఇంటర్ ఫలితాల్లో కామారెడ్డిలోనూ బాలికలే పైచేయి సాధించారు. ఫస్టియర్‌లో బాలురు 36.91 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలిక లు 61.49 శాతం పాసయ్యారు. సెకండియ ర్‌లో బాలురు 43.83 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలు 67.24 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్టి యర్‌లో 8,740 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 4,378 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 1,496 మంది బాలురు, 2,882 మంది బాలికలు ఉన్నారు. ఇంటర్ సెకండి యర్‌లో 7,722 మంది విద్యార్థులకు గాను 4,354 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా ఫస్టియర్‌లో 50.09 శాతం, సెకండియర్‌లో 56.38 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### ఒకేషనల్ పరీక్షల్లో..

ఇంటర్ ఫస్టియర్ వొకేషనల్ పరీక్షలకు 1,912 మంది హాజరుకాగా.. 1,05 మంది పాసయ్యారు. ఇందులో 322 మంది బాలురు, 708 మంది బాలికలు ఉన్నారు. ఇంటర్ సెకండియర్ ఒకేషనల్‌లో మొత్తం 1,237 కు గాను 792 మంది ఉత్తీర్ణులయ్యారు.

### ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ



నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని ఎంపీసీలో బి.జ్యోతిర్మయి 956మార్కులు, బైపీసీలో మహిహా ఆర్ఫిన్ 974, బైపీసీ ఉర్దూ మీడియంలో 963, ఒకేషనల్ లో ఎస్.పూజ 974 మార్కులు సాధించారు. అలాగే ఆర్మూర్ ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాలలో బైపీసీ సెకండియర్‌లో సోఫియా కుల్సుం 967మార్కులు సాధించినట్లు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో..

# 'కాకతీయ' విద్యార్థుల హవా

**అక్షరటుడే, ఇందూరు:** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నిజామాబాద్ కాకతీయ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయి 2, 3, 4వ ర్యాంకులతో దూసుకెళ్లారు. ద్వితీయ సంవత్సరంలోనూ రాష్ట్రస్థాయి ర్యాంకులతో మెరిశారు. కాగా.. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్లు.. సీహెచ్ రామోజీ, సీహెచ్ తేజస్విని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన లెక్చరర్ల ప్రణాళిక, విద్యార్థుల పట్టుదలతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.


- మరిన్ని వివరాలు 3లో..


## కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

**అక్షరటుడే, ఇందూరు:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పది, ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం 10వ తరగతి గణిత శాస్త్రంలో 1,577 మందికి గాను 1,428 మంది విద్యార్థులు హాజరయ్యారు. 149 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఇంటర్‌లో పొలిటికల్ సైన్స్ పరీక్ష నిర్వహించారు. 1,385 మంది విద్యార్థులకు గాను 1,269 మంది హాజరయ్యారు. 116 మంది గైర్హాజరయ్యారు.

## ఆధార్ తరహాలో భూధార్: కలెక్టర్



**అక్షరటుడే, కామారెడ్డి గ్రామీణం:** ఆధార్ తరహాలో రైతులకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్లు కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. భూభారతి చట్టంపై మంగళవారం రామారెడ్డి, భిక్నూర్ మండలాల్లో అవగాహన సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో వీణ గ్రంథాలయ జిల్లా ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**అక్షరటుడే, ఇందూరు:** వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం గౌతమ్ నగర్‌లో మండల విద్యా వనరుల కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు తల్లిదండ్రులకు వివరించి.. చిన్నారులు బడిలో చేరేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో అశోక్, ఎంఈవో వెంకట్ నారాయణ, ఏఈ ఉదయ్ కిరణ్, ఉపాధ్యా యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



మండల విద్యావనరుల కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

## జిల్లా జడ్జి బాధ్యతల స్వీకరణ



**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** జిల్లా జడ్జిగా భరతలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను సిబ్బంది, న్యాయవాదులు కలిసి స్వాగతం పలికారు. భరతలక్ష్మి హైదరాబాద్‌లోని లేబర్ కోర్టులో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆమెను ఇక్కడికి బదిలీ చేశారు. జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన భరతలక్ష్మిని సీపీ సాయిచైతన్య మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## మతాలను కించపర్చే చట్టాలకు వ్యతిరేకం: కాంగ్రెస్



మాట్లాడుతున్న పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్

**అక్షరటుడే, ఇందూరు:** ఒక మతాన్ని కించపర్చే విధంగా చట్టాలు సవరిస్తే తాము తప్పకుండా వ్యతిరేకిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ చట్టంలో ఏదైనా లోటుపాట్లు ఉంటే సవరించడంలో తప్పు లేదని.. కానీ లౌకికవాద దేశంలో ఒక మతాన్ని కించపర్చే విధంగా సవరణ చేస్తే ఊరుకోబోమన్నారు. అయినా వక్ఫ్ చట్టం బిల్లు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని, చివరకు న్యాయమే గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రైతుల పార్టీ కాంగ్రెస్..:** కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని చెప్పడానికి కారణం జిల్లాలో కొనసాగుతున్న రైతు మేళానే సాక్ష్యమని పీసీసీ చీఫ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులను పట్టించుకోలేదన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల పూడికతీతకు ఎంత ఖర్చయినా భరిస్తామన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్, నుడా ఛైర్మన్ కేశ వేణు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణురాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ వేడుకలను సక్సెస్ చేయాలి



వేడుకల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పోచారం

**అక్షరటుడే, బాన్సువాడ:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను పూర్వ విద్యార్థులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 24న నిర్వహించే కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలకు మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి, ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, బీర్కూరు ఏఎంసీ ఛైర్మన్ శ్యామల, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

## కోటగిరిలో రైతుల రాస్తారోకో..



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

**అక్షరటుడే, కోటగిరి:** ధాన్యం కొనుగోళ్ల తీరును నిరసిస్తూ రైతులు రాస్తారోకో చేశారు. కోటగిరి మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మంగళవారం ఆందోళనకు దిగారు. ఎత్తోండ సహకార సంఘం పరిధిలోని రైతులు, గన్నీ సంచులు, హమాలీల కొరత తీవ్రంగా ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొనుగోలు కేంద్రంలో సమస్యల పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించడంతో ఆందోళన విరమించారు.

## ఐక్యతా ర్యాలీని జయప్రదం చేయాలి



**అక్షరటుడే, ఆర్మూర్:** గ్రామాల్లో వీడీసీల దౌర్జన్యాలకు నిరసనగా ఈనెల 29న ఆర్మూర్‌లో బీసీ, ఎస్సీల ఐక్యతా ర్యాలీ నిర్వహించనున్నట్లు బీసీ జేఏసీ నాయకులు తీర్మానించారు. మంగళవారం పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లా డారు. డివిజన్ జేఏసీ అధ్యక్షుడిగా నరసింహాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్, బీసీ కులాల నాయకులు దత్తాద్రి, యాదగౌడ్, శంకర్, రవినాథ్, మహిపాల్ యాదవ్, రాజన్న, భూమన్న యాదవ్, శంకర్, నరేందర్, సుదర్శన్, రామాగౌడ్, గంగాధర్, నర్సింగ్, శంకర్ గౌడ్, తది రులు పాల్గొన్నారు.

### పాలు తీసే యంత్రం..





మేళాలో ప్రత్యేకాకర్షణగా నిలుస్తోంది పాలు పితికే యంత్రం. దేశంలో కొన్ని జాతుల గేదెలు రోజుకి 10 నుంచి 12 లీటర్ల పాలనిస్తాయి. ఇలాంటి వాటికి చేతితో పాలను తీయడం కష్టంగా ఉంటుంది. అందుకే ఈ యంత్రాన్ని వినియోగిస్తే ఎన్నో లాభాలు ఉంటాయి. ప్రధానంగా సమయం ఆదా అవడంతో పాటు ఎక్కువ మోతాదులో పాలను సేకరించగలుగుతారని పశు వైద్యుడు సురేష్ తెలిపారు.

**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుమేళాను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేళాలో రైతులు తాము పండించిన ఉత్పత్తులను ప్రదర్శనలో పెట్టారు. అలాగే మేళాలో వ్యవసాయానికి సంబంధించిన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శనలో ఉంచారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు సంబంధించిన ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.**
**- అక్షరటుడే, నిజామాబాద్ సిటీ**

### మల్టీపర్పస్ అగ్రికల్చర్ టూల్ బార్..

ఈ వాహనం పేరు 'మల్టీపర్పస్ అగ్రికల్చర్ టూల్ బార్'. ఇది ఎలక్ట్రిక్ వాహనం ప్రధానంగా విత్తనాలను నాటడం, స్ప్రే చేయడం, దున్నడం, కలుపు తీయడం, సేంద్రియ మల్చింగ్ తదితర అవసరాలకు ఉపయోగించవచ్చు. దీన్ని సికింద్రాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ ఈ-బెజు ప్రతినిధులు రైతు మేళాలో ప్రదర్శిస్తున్నారు.





# నిజామాబాద్‌లో రైతుమేళా..
# ఆకట్టుకుంటున్న ప్రదర్శనలు

• ఔరా అనిపిస్తున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులు • అన్నదాతలకు నిపుణుల సలహాలు, సూచనలు

### కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ విద్యార్థులు..

కామారెడ్డిలోని డెయిరీ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు పలు పరికరాలను రైతు మేళాలో ప్రదర్శించారు. పాడి పరిశ్రమకు చెందిన పరికరాలను అందుబాటులో ఉంచారు. ప్రధానంగా లస్సీ తయారీ మిషన్, క్రీమ్ సెపరేషన్ మిషన్, పన్నీర్ ప్రెస్సింగ్ యంత్రాలతో పాటు తదితర వాటిని ప్రదర్శిస్తున్నారు. వీటివల్ల కలిగే లాభాలు, తయారీ, స్వీట్ల ప్రిపరేషన్ తదితర అంశాలను పాడి రైతులకు వివరిస్తున్నారు.





### ఎలివేటెడ్ షెడ్

ఎలివేటెడ్ షెడ్. ఇందులో పైభాగంలో మేకలను గొర్రెలను పెంచుకునే అవకాశం ఉంటుంది. అవి వేసే ఎరువులతో నేల సారవంతం అవ్వడమే కాకుండా.. భూమి వినియోగించుకునే వీలుంటుంది. ప్రధానంగా మెరుగైన పరిశుభ్రత, వ్యాధి నివారణ, రక్షణ పొందేందుకు ఇది ఉపయోగపడుతుంది.

## మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలి

**అక్షరటుడే, బోధన్:** మత్తు పదార్థాల సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో నూతన ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం సబ్ కలెక్టర్, ఏసీపీ, ఎక్సైజ్ అధికారులతో సమీక్ష జరిపారు. యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్సైజ్ అధికారులు మల్లారెడ్డి, సోమిరెడ్డి, సీఐ భాస్కర్ రావు ఉర్దూ అకాడమీ ఛైర్మ న్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ ఛైర్మన్ రాజి రెడ్డి, నాయకులు తూము శరత్ రెడ్డి, దాము, నాగేశ్వర రావు, హరికాంత్ చారి, పాల్, రమేష్, సంజీవ్ రెడ్డి, శంకర్, నవీన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకురావాలి

**అక్షరటుడే, కామారెడ్డి గ్రామీణం:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా సహకరించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి కోరారు. మంగళవారం దేవునిపల్లిలోని కాకతీయనగర్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన దాతలను సన్మానించారు. కార్యక్రమంలో దాతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**అక్షరటుడే, ఇందూరు:** రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఉద్యోగ జేఏసీ ఛైర్మన్ సుమన్, జిల్లా కన్వీనర్ అలుక కిషన్ కోరారు. మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కో ఛైర్మన్లు రమేష్, రమణ రెడ్డి, శ్రీనివాస్, రాము, వైస్ ఛైర్మన్ శేఖర్, కృపాల్ సింగ్, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్‌జిల్లా దొంగ అరెస్ట్

**అక్షరటుడే, కామారెడ్డి:** తాళం వేసిన ఇళ్లను టార్గెట్‌చేస్తూ చోరీలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దోపిడీదొంగను అరెస్ట్ చేసినట్లు కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడారు. ఇటీవల దేవునిపల్లి గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటనలో 2 స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టామన్నారు. అనంతరం మాసాయిపేట గ్రామానికి చెందిన ఏ-1 నిందితుడైన పాండిగోటి రాము అలియాస్ రాములును అరెస్ట్ చేయగా తాళం వేసిన ఇళ్లలో చోరీకి పాల్పడినట్లుగా విచారణలో తేలిందని వివరించారు. ఆ సొత్తును తన స్నేహితుల సాయంతో బంగారు దుకాణాల్లో విక్రయించి జల్సాలు చేస్తున్నట్లుగా తేలిందన్నారు. రాములుతో పాటు అదే గ్రామానికి చెందిన బందేపురం మల్లేష్, మాసాయిపేట మండలం కొప్పులపల్లికి చెందిన వడ్డెర నవీన్, తూప్రాన్‌కు చెందిన శ్యాంలాల్, రాజారాం, గౌతమ్‌లను రిమాండ్‌కు తరలించారు.



## నీటమునిగి ఒకరు మృతి

**అక్షరటుడే ఆర్మూర్:** చెరువులో పడిన పశువును కాపాడే ప్రయత్నంతో ఒకరు నీటమునిగి మృతి చెందిన ఘటన అంకాపూర్‌లో చోటు చేసుకుంది. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం.. ఇందల్వాయి మండలం గౌరారం గ్రామానికి చెందిన రమేష్ అంకాపూర్‌లోని గూండ్ల చెరువు వద్ద పశువులను మేపుతుండగా ఓ పశువు చెరువులో పడిపోయింది. దానిని కాపాడేందుకు చెరువులోకి దిగిన రమేష్‌కు చేపల వల తట్టుకోవడంతో ఊపిరాడక మృతి చెందాడు. మృతుడి భార్య అపర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో 'కాకతీయ' ప్రభంజనం

ఇంటర్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. తమ విజయానికి కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహం ఎంతో ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభిప్రాయాలు వారి మాటల్లోనే.. - అక్షరటుడే, ఇందూరు

## తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది



రాష్ట్రస్థాయి ర్యాంకు రావడం ఆనందంగా ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది. ప్రధానంగా కాకతీయ డైరెక్టర్లు చక్కటి ప్రణాళికను రూపొందించారు. అదే ప్రకారం ముందుకు నడిచాం. - హర్షిత, ఎంపీసీ (466 మార్కులు)

## నిత్యం పది గంటలు చదివాను..



నిత్యం పది గంటలు కష్టపడి చదివాను. దాని ఫలితం రాష్ట్రస్థాయి మార్కులు సాధించాను. అధ్యాపకుల సూచనలు పాటించి శ్రద్ధతో చదివాను. - ఇందు, బైపీసీ(435)

## రాష్ట్రస్థాయి మూడో ర్యాంక్ సాధించాను



రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. భవిష్యత్తులో ఇంజనీరింగ్ చేయాలనేది నా కోరిక. ఈ మార్కులతో మంచి కళాశాలలో సీటు సాధిస్తాను. - సఫా అకీల్, 992 ఎంపీసీ

## చిన్నప్పటి నుంచి కాకతీయలో చదివా



చిన్నప్పటినుంచి కాకతీయ విద్యాసంస్థలోనే చదివాను. యాజమాన్యం అధ్యాపకుల ప్రోత్సాహం ఎంతో బాగుంది. నాకు రాష్ట్రస్థాయి మార్కులు రావడానికి వారాంతపు పరీక్షలు ఎంతో ఉపయోగపడ్డాయి. - నిత్యశ్రీ, ఎంపీసీ(466)

## అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు



అధ్యాపకులు మాపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. సబ్జెక్టు అర్థం కాకుంటే దగ్గరుండి నివృత్తి చేశారు. దాని ఫలితంగానే రాష్ట్రస్థాయి మార్కులు సాధించగలిగాను. - అంతుల్ హాది మెహ్రీన్, సెకండియర్(992)

## ప్రత్యేక శ్రద్ధతో చదివా..



పరీక్షల కోసం కాకుండా ముందు నుంచే ప్రణాళికతో చదివాను. అధ్యాపకుల కృషి చెప్ప లేనిది. ముఖ్యంగా నా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉత్తమ మార్కులు సాధించాను. - కావ్యశ్రీ, ఎంపీసీ 467

## అధ్యాపకుల తోడ్పాటు మరువలేనిది..



అధ్యాపకుల తోడ్పాటు ఎంతో ఉంది. తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు నా విజయానికి కారకులయ్యారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తాను. - త్రిష చౌదరి, 991 ఎంపీసీ



జ్యోతి, (బైపీసీ,992) బాన్సువాడ



శివాని, (457ఎంపీసీ) బాన్సువాడ

బాన్సువాడ మండలంలోని కొత్తబాది ఆదర్శ పాఠశాల విద్యార్థినులు జ్యోతి, శివాని ప్రతిభ చూపారు. కొయ్యగుట్ట బాలికల గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రణీత ప్రతిభ 981 మార్కులతో అత్యుత్తమంగా నిలిచారు. - అక్షరటుడే, బాన్సువాడ



ప్రణీత(981బైపీసీ)



సాయివర్షిణి 989 బైపీసీ, వెక్టార్



మణిచంద్ర (466, ఎంపీసీ)



వంశీ (466,ఎంపీసీ)



గౌరవ్ శర్మ(466ఎంపీసీ)

## ఇంటర్‌లో 'వెక్టార్' విద్యార్థుల జోరు

**అక్షరటుడే, ఇందూరు:** జిల్లా కేంద్రంలోని వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో విజయఢంకా మోగించారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో గౌరవ్ శర్మ(466), మణి చంద్ర, వంశీ, ఆశ్రిత, మన స్విని(466), సెకండ్ ఇయర్‌లో నిశాంత్‌రెడ్డి (991), బైపీసీలో శ్రీ వర్షిణి (989) మార్కులు సాధించారు. కళాశాల చైర్మన్ మధుసూదన్ జోషి విద్యార్థులను అభినందించారు.



ఆశ్రిత (466 ఎంపీసీ )



నిషాంత్ రెడ్డి (991 ఎంపీసీ)



మనస్విని (466ఎంపీసీ)

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్కే.. వీఆర్కే విద్యార్థుల ప్రతిభ

**అక్షరటుడే, కామారెడ్డి:** ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ఎస్ఆర్కే, వీఆర్కే విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫస్టియర్‌లో వీఆర్కే కళాశాలకు చెందిన మైథిలి ఎంపీసీ 467/470, నవోదయ బైపీసీ 434/440, అనన్య సీఈసీ 491/500, ఒకేషనల్ ఫలితాలలో అఖిల ఎంపీహెచ్‌డబ్ల్యు 496/500, ప్రభంజన్ ఎంఎల్‌టీ 488/500, జస్వంత్ ఈటీ 464/500 సాధించగా సెకండియర్‌లో ఏ.పూర్వజ బైపీసీ 994/1000, విద్వేష్ ఎంపీసీ 993/1000, నందిని సీఈసీ 935/1000 మార్కులు సాధించారు. అలాగే ఎస్ఆర్కే కళాశాలకు చెందిన విద్యార్థులు సెకండియర్‌లో ఇందువర్షా 991/1000, ఇంటర్ సెకండియర్‌లో శ్రీచరణ్ ఎంపీసీ 464/470, శ్రీజ సీఈసీ 461/600 మార్కులు సాధించారు. డీఐఈవో షేక్ సలాం విద్యార్థులను అభినందించారు. కళాశాల కరస్పాండెంట్, సీఈవో జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, ప్రిన్సిపాల్ దత్తాత్రి, తదితరులు పాల్గొన్నారు.





## ఇంటర్ ఫలితాల్లో 'ఎస్ఆర్' విద్యార్థుల జోరు

**అక్షరటుడే, వెబ్‌డెస్క్:** ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు చెందిన ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు డిప్యూటీ జనరల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదని, విద్యార్థులు కష్టానికి తగిన ఫలితం పొందారన్నారు. భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లుగా ఉత్తమ సేవలందించి కళాశాల పేరును నిలబెట్టాలన్నారు. జోనల్ ఇన్‌ఛార్జి శ్రీకాంత్ మాట్లాడుతూ.. కేవలం ఇంటర్‌లోనే కాకుండా జేఈఈ నీట్ జాతీయ పరీక్షల్లోనూ ఉత్తమ ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు హనుమంత్ రావు, శ్రీధర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

**అక్షరటుడే, కామారెడ్డి:** తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ యూనివర్సిటీలో పార్ట్ టైం అధ్యాపకులు డిమాండ్ చేశారు. వర్సిటీ సౌత్ క్యాంపస్‌లో మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్‌కు నిరవధిక సమ్మె నోటీసును అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తమకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, జీవో నెంబర్.21ను సవరించి తమ సర్వీసులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. రెగ్యులర్ నోటిఫికేషన్‌లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొదటి రోజు సమ్మెకు విద్యార్థులు సైతం సంఘీభావం తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే అన్నిరంగాల్లో అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**అక్షరటుడే, ఇందల్వాయి:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధ్యమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం అభివృద్ధి పనులు ప్రారంభించి మాట్లాడారు. రూ.40 లక్షలతో గన్నారం, మేగ్యనాయక్ తండాల్లో జీపీ భవనాలు, దేవితాండ, రూప్లా నాయక్ తండాల్లో సీసీ రోడ్లు, నల్లవెల్లి, సిర్నాపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, చెక్‌డ్యాంలు, ఇతర అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నవీన్ గౌడ్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, సంతోష్ రెడ్డి, గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



పార్టీలో చేరిన నాయకులతో గంప గోవర్ధన్

**అక్షరటుడే, కామారెడ్డి:** యువతకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ అన్నారు. బీఆర్ఎస్ పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ ఆధ్వర్యంలో శివ, శ్రీకాంత్‌తో పాటు పలువురు మంగళవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. యువజన విభాగం నాయకులు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంభాల రవి, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ హఫీజ్, పార్టీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు చెలిమెల భానుప్రసాద్, కోశాధికారి సాయి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## 27న బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం

**అక్షరటుడే, ఇందూరు:** జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 27న ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ప్రవీణ్ దేశ్‌పాండే తెలిపారు. కార్యక్రమం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్సపల్లి పురుషోత్తం గుప్తా కల్యాణ మండపంలో ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు సహస్ర లింగార్చన, 9 గంటలకు రుద్రహోమం, లలితా పారాయణం, పది గంటలకు ప్రత్యేక సమావేశం, 12 గంటలకు రాష్ట్ర నూతన కమిటీకి సన్మాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.